ప్రజాశక్తి
గురువారం 7 ఆగస్టు 2025
5
శ్రీ సత్యసాయి

ఆగని అధిక వడ్డీ ఆగడాలు..!

అధిక వడ్డీ వ్యాపారుల అఘాయిత్యాలు ఆగడం లేదు. రుణ ఒత్తిడులకు ప్రాణాలు కూడా తీసుకునే పరిస్థితులు నెలకొంటున్నాయి. ఇటీవలే అనంతపురం నగరం, ధర్మవరం పట్టణంలో అధిక వడ్డీ వ్యాపారుల దౌర్జన్యాలు వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా అధిక వడ్డీ భారాన్ని మోయలేక ఒక బ్యాంకులో చిరుద్యోగిగా పనిచేస్తున్న వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన చోటు చేసుకుంది. అనంతపురం నగరంలో బుధవారం నాడు బ్యాంకు కార్యాలయంలోని బాత్‌రూమ్‌లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అప్పల బాధతోనే చనిపోతున్నట్టు రాసిన సూసైడ్ నోట్ కూడా లభించింది.

చే'నేత'కు నిరాదరణ.!

- 'పట్టు' కోల్పోతున్న చేనేత రంగం
- అందని ప్రభుత్వ సాయం
- వృత్తికి దూరం అవుతున్న కార్మికులు
- వెంటాడుతున్న అప్పల భారాలు
- నేడు జాతీయ చేనేత దినోత్సవం

ప్రపంచ స్థాయి గుర్తింపు తెచ్చుకున్న చేనేత రంగం పాలకులు, ప్రభుత్వాల నిర్లక్ష్యానికి గురవుతోంది. దశాబ్దాల పాటు ఆడిన మగ్గం నేడు మూలన పడింది. రంగురంగుల హరివిల్లు లాంటి అందమైన పట్టుచీరను తయారు చేసే నేతన్న కష్టాల కడలిలో కూరుకుపోయాడు. వ్యవసాయం తరువాత అత్యధిక మంది జీవనం సాగిస్తున్న చేనేతపై పాలకుల చిన్నచూపు కొనసాగడంతో ఈ రంగం సంక్షోభంలో కూరుకుపోయింది. ఒకప్పుడు వేల మందికి ఉపాధినిచ్చిన చేనేత నేడు దాని ఉనికినే కోల్పోయే ప్రమాదంలో పడింది. ప్రభుత్వాలు ఆదుకుంటాయని ఆశగా ఎదురు చూడడం తర్వాత భంగపడడం నేతన్న వంతైంది. నిరాధరణకు గురవుతున్న నేతన్న కష్టాలను తెలియజేస్తూ 'ఆగస్టు 7వ తేదీ జాతీయ చేనేత దినోత్సవం' సందర్భంగా ప్రజాశక్తి అందిస్తున్న ప్రత్యేక కథనం...

ప్రజాశక్తి-అనంతపురం, ధర్మవరం రూరల్

రాష్ట్రంలోనే అత్యధికంగా చేనేత కార్మికులు ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఉన్నారు. జిల్లాలోని ధర్మవరం, హిందూపురం, పెనుకొండ, రాప్తాడు, ఉరవకొండ, పుట్టపర్తి, శింగనమల, తాడిపత్రి నియోజకవర్గాల్లో పెద్ద సంఖ్యలో చేనేత కార్మికులు ఉన్నారు. ధర్మవరం కేంద్రంగా చేనేత వ్యవస్థ కొనసాగుతోంది. హ్యాండ్‌లూమ్స్ వ్యవస్థ బాగా ఉన్న క్రమం కాస్తోకూస్తో నేతన్నకు ఆసరగా ఉండేది. పవర్‌లూమ్స్ రాక, పాలకుల నిర్లక్ష్యంతో రానురాను చేనేత వ్యవస్థ సంక్షోభంలో కూరుకుపోయింది. ముడిసరుకుల ధరలు పెరగుదల, చీరలకు గిట్టుబాటు ధరల లేకపోవడం తదితర కారణా

ఆగిన ప్రభుత్వ పథకాలు

చేనేత కార్మికుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలు ఆగిపోయాయి. రాష్ట్ర విభజన, ఆ తర్వాత టిడిపి అధికారంలో ఉన్న సమయంలో పట్టు రాయితీ పేరుతో చేనేత కార్మికుకుని ఆర్థిక సాయం అందించే వారు. వైసిపి అధికారంలోకి వచ్చాక దీనిని రద్దు చేసి దాని స్థానంలో నేతన్న నేస్తం పేరుతో రూ.24వేలు ఇచ్చారు. ఈ పథకం అర్హతకు అప్పటి ప్రభుత్వం అనేక నిబంధనలు విధించడంతో చాలా మంది నేతన్నలకు ఈ సాయం అందలేదు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఈ మాత్రం సాయం కూడా చేనేత కార్మికులు ఇవ్వలేదు. మగ్గం నేసుకనే కార్మికులకు 200 యూనిట్ల ఉచిత కరెంటును ఇస్తామని చెబుతున్నా ఇంకా ఇది అమలుకు నోచుకోలేదు. కూటమి ప్రభుత్వం వచ్చి ఒకటిన్నర సంవత్సరం గడిచినా కార్మికులకు చెప్పుకోదగ్గ సాయం ఏదీ అందలేదు. గతంలో చేనేత కార్మికుల వైద్య చికిత్సల నిమిత్తం ఐసిఐసి లంబోర్డ కార్డు ఉండేది. అది అందలేదు. ఇక చేనేత కార్మికుల పింఛన్లు కూడా వివిధ నిబంధనల పేరుతో కోతల విధిస్తున్నారు. రుణపరపతి కార్డు ద్వారా ఎలాంటి ష్యూరిటీ లేకుండా బ్యాంకులు రుణాలు ఇవ్వాల్సి ఉండగా బ్యాంకర్లు ఆదిశగా ఎలాంటి చర్యలూ తీసుకోవడం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొత్త పథకాలను ప్రవేశపెట్టకపోగ ఉన్న పథకాలను కూడా నిలిపేసి కార్మికున్ని మరింత కష్టాల్లోకి నెడుతోంది.

నేతన్నల ఆత్మహత్యలు

నమ్మకున్న వృత్తిలో గిట్టుబాటు లేక, ఇతర ఉపాధి వనరులు లేక నేతన్న ఆత్మహత్యలకు పాల్పడుతూనే ఉన్నారు. ధర్మవరంతో పాటు పలు ప్రాంతాల్లో చేనేత కార్మికుల ఆత్మహత్యలు కొనసాగుతూనే ఉన్నాయి. పెద్ద దిక్కును కోల్పోయిన చేనేత కుటుంబాలు నేడు దుర్భరస్థితిలో జీవనం సాగిస్తున్నాయి. చేనేత కార్మికుడు ఆత్మహత్య చేసుకుంటే వారి కుటుంబాని ప్రభుత్వం ఇచ్చే సాయం కూడా పూర్తి స్థాయిలో అందడం లేదు. వివిధ నిబంధనల సాకుతో ఎక్స్‌గ్రేషియా ఇవ్వకుండా కార్మికులను కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటున్నారు. ఆత్మహత్య చేసుకున్న చేనేత కార్మికుని కుటుంబానికి రూ.10 లక్షలకు పెంచాలని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు.

జీఎస్టీతో మరో పిడుగు

ఉన్న కష్టాలకు తోడు చేనేత రంగంపై కేంద్ర తీసుకొచ్చిన జీఎస్టీ దెబ్బ మరింత తీవ్ర నష్టాన్ని చేకూరుస్తోంది. యంత్రాలతో తయారయ్యే వస్త్రంపై 5 శాతం జీఎస్టీ అమలు చేసిన కేంద్రం చేతి వృత్తులపై తయారయ్యే దానికి కూడా దానిని వర్తింపజేసింది. ఈ నూతన విధానంతో అమ్మకం, కొనుగోలు దారులు ఇద్దరూ నష్టాన్ని చూడాల్సి వస్తోంది. వీటితో పాటు ముడిపట్టుపై 5 శాతం, జరీపై 12, అద్దకం, రంగులపై 18, పట్టు వస్త్రంపై 5 శాతం జీఎస్టీని విధిస్తూ నిర్ణయం తీసకుంది. ఇప్పటికే ఆదాయం లేక ఇబ్బందుల్లో ఉన్న కార్మికుడు జీఎస్టీ దెబ్బకు కుదేలు అవుతున్నారు.

లతో చేనేత రంగం కుదే లైంది. దీనికి తోడు దేశం లోని ఆర్థిక మాద్యం ప్రభావం చేనేత రంగాన్ని మరింత కుదేలు చేసింది.

అమలుకాని చేనేత రిజర్వేషన్ చట్టం

చేనేత రంగ పరిరక్షణ కోసం 1985లో చేనేత రిజర్వేషన్ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. దీని ప్రకారం 11 రకాల చేనేత వస్త్రాలను హ్యాండ్‌లూమ్ మినహా మిగతా దేనిద్వారా తయారు చేయకూడదనే నిబంధన చేసింది. ఇందు కోసం ఒక ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖను ఏర్పాటు చేసింది. 1990 వరకు ఆ చట్టం సరిగా అమలైంది. తరువాత ఇందులో మార్పులు చోటు చేసుకున్నాయి. 2000 సంవత్సరం వచ్చే సరికి రిజర్వేషన్ చట్టం పూర్తికి అతిక్రమణకు గురైంది. చేనేత రకాలను ఇబ్బడి ముబ్బడిగా పవర్‌లూమ్స్‌లో తయారు చేయడం మొదలైంది. రిజర్వేషన్ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాల్సిన ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు చుట్టపుచూపుగా తనిఖీలు నిర్వహిస్తూ కాలం వెల్లదీస్తున్నారు. దీంతో పవర్‌లూమ్స్ విక్రయాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. అయినా వీటిని నియంత్రించడంలో అధికారులు విఫలం అయ్యారు. హ్యాండ్‌లూమ్స్‌లో తయారయ్యే చీరలను పవర్‌లూమ్‌లో తయారు చేయకూడదన్న నిబంధనను ప్రభుత్వం అమలు చేయడం లేదు. ప్రస్తుతం ధర్మవరం మార్కెట్లో విచ్చలవిడిగా పవర్‌లూమ్ చీరల విక్రయాలు కొనసాగుతున్నాయి. దీనిపై నిఘా ఉంచాల్సిన అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. పవర్‌లూమ్స్ చీరల విక్రయాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడులు నిర్వహించి వాటిపై చర్యలు తీసుకోవాల్సి ఉంది.

- రుణబాధతో బ్యాంకు చిరుద్యోగి ఆత్మహత్య
- అప్పల బాధతోనే చనిపోతున్నట్టు సూసైడ్ నోట్

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

అధిక వడ్డీలతో అనంతపురంలో ఉరేసుకున్న బ్యాంకు చిరుద్యోగి రవికుమార్

అనంతపురం నగరంలోని గుత్తిరోడ్డులో ఉన్న సెంట్రల్ బ్యాంకులో ఎస్.రవికుమార్(35) ఎప్పటిలాగానే బుధవారం ఉదయం 9.30 గంటలకు బ్యాంకుకు వచ్చాడు. 9.40 గంటల సమయంలో బ్యాంకులోని బాత్‌రూమ్‌లోకి వెళ్లాడు. ఎంతసేపటికీ బయటకు రాకపోవడంతో అనుమానం వచ్చి బ్యాంకు సిబ్బంది తలుపులను పగులగొట్టి చూశారు. బాత్‌రూమ్‌లో వెంటిలేషన్‌కున్న ఇనుప చువ్వలకు తాడుతో ఉరివేసుకున్నట్టు గుర్తించి వెంటనే సమాచారాన్ని పోలీసులకు అందించారు. త్రీటౌన్ సిఐ శాంతిలాల్ సిబ్బంది వచ్చి పరిశీలించారు. అప్పటికే రవికుమార్ చనిపోయినుట్ట గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అనంతపురం సర్వజన ఆసుపత్రికి తరలించారు.

అప్పల బాధతోనే ఆత్మహత్య

రవికుమార్ సెంట్రల్ బ్యాంక్‌లో సబ్ స్టాఫ్ (అంటెడరు)గా 2013 నుంచి పనిచేస్తున్నాడు. ఈయన కుటుంబ అవసరాల కోసమని గుజ్జల రాముడు అనే వ్యక్తి వద్ద నుంచి రూ.50 వేలు అప్పుగా తీసుకున్నాడు. రూ.15 వేలు ముందు వడ్డీ కింద పట్టుకుని రూ.35 వేలు ఇచ్చారు. నెలకు రూ.15 వేలు చొప్పున వడ్డీ చొప్పున ఇప్పటికే రూ.1.25 లక్షలు కట్టినట్టు రవికుమార్ తన సూసైడ్ నోట్‌లో రాశాడు. ఇక తాను కట్టలేనని, తన వల్ల కావడం లేదని ఆ నోట్‌లో పేర్కొన్నాడు. అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకుంటున్నట్టు, భార్య హరితకు లేఖ రాశాడు. పిల్లలను బాగా చూసుకోవాలంటూ ఆ తన సూసైడ్ నోట్‌లో పేర్కొన్నాడు.

ఆగని అధిక వడ్డీ వ్యాపారుల ఆగడాలు

కుటుంబ అవసరాల నిమిత్తం అప్పు కోసం వెళ్తే అధిక వడ్డీలకు డబ్బులు ఇస్తున్నారు. విధిలేని పరిస్థితుల్లో వారి వద్ద అప్పులు చేసి, వాటి నుంచి బయటపడలేక పేదలు అవస్థలు పడుతున్నారు. ఇటీవలే ఇటువంటి ఘటనలు అనంతపురం నగరం, ధర్మవరం పట్టణంలో వెలుగుచూశాయి. అనంతపురంలో డబ్బు చెల్లించలేదని నడి వీధిలో దౌర్జన్యానికి దిగిన ఘటన చోటు చేసుకుంది. ధర్మవరంలో ఇంటికెళ్లి దాడి చేసిన ఘటన చోటు చేసుకుంది. ఇలా వరుసగా అధిక వడ్డీ వ్యాపారుల దౌర్జన్యాలు వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. వడ్డీ వ్యాపారులపై ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం స్పందించి వడ్డీ వ్యాపారుల ఆగడాలను అరికట్టే చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

బకాయిలు చెల్లించకపోతే మరమ్మతులు నిలిపేస్తాం

ప్రజాశక్తి - మడకశిర టౌన్

మడకశిర నగర పంచాయతీ అధికారులు తమకు చెల్లించాల్సిన బకాయి బిల్లులు పూర్తిస్థాయిలో చెల్లించకపోతే తాగునీటి పథకాల మోటార్లు, స్టార్టర్లకు మరమ్మతులు చేయడం పూర్తిగా నిలిపివేస్తామని మెకానిక్‌లు హెచ్చరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మడకశిర నగర పంచాయతీలో తాగునీటి పథకాల మోటర్లు, స్టార్టర్లు కాలిపోతే వాటికి మరమ్మతులు గత కొన్ని సంవత్సరాలుగా చేస్తున్నామన్నారు. అయితే మున్సిపల్ అధికారులు తమ వద్ద వాటికి మరమ్మతులు చేయించుకుని బిల్లులు ఇవ్వడం లేదని వాపోయారు. ఇప్పటికే దాదాపు 20 లక్షల రూపాయలు తమకు బిల్లులు చెల్లించాల్సుందన్నారు. 15 రోజుల క్రితం అడిగితే లక్ష రూపాయలు ఇస్తామని చెప్పిన అధికారులు నేటి వరకు ఇవ్వలేదన్నారు. గట్టిగా డబ్బులు అడిగితే తమకు మోటార్లను రిపేరు చేయడానికి ఇవ్వకుండా వేరొక మెకానిక్ కు మోటార్ల మరమ్మతులు చేయడానికి అనుమతులిస్తున్నారన్నారు. ఇలా ప్రతి ఒక్క మెకానిక్ కు పూర్తిస్థాయిలో బిల్లులు చెల్లించకుండా కాలయాపన చేస్తూ తమను వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, మున్సిపల్ శాఖ ఉన్నత అధికారులు స్పందించి తమకు బకాయి బిల్లులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. లేకపోతే పట్టణంలోని మోటార్ మెకానిక్‌లు అందరు మోటార్లు, స్టార్టర్లను మరమ్మతు చేయడం నిలిపివేస్తామని హెచ్చరించారు. ఈ విషయంలో స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు స్పందించి తమకు బిల్లులు అందేలా చూడాలని కోరారు. ఈవిషయం పై మునిసిపల్ కమిషన్నర్ పగడాల జగన్నాథంను వివరణ కోరగా బిల్లుల మంజూరుకు నివేదిక పంపామని మంజూరైన వెంటనే చెల్లిస్తామని చెప్పారు.

లేబర్ ఇన్సూరెన్స్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

అసిస్టెంట్ కమిషనర్ సి. సూర్యనారాయణ

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

ప్రభుత్వ ఉద్యోగులు తప్ప మిగతా వారు ఎవరైనా సరే కార్మిక శాఖ ద్వారా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న లేబర్ ఇన్సూరెన్స్ పథకంలో చేరవచ్చని కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ సి. సూర్యనారాయణ తెలిపారు. బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కూలీలతో పాటు తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరు ఈ పథకంలో చేరవచ్చన్నారు. ఏడాదికి కేవలం 22 రూపాయలతో ఐదేళ్లకు ఒకసారి 110 రూపాయలు మాత్రమే చెల్లిస్తే ఎన్నో ఉపయోగాలు ఉన్నాయన్నారు. 18 ఏళ్ల నుంచి 60 ఏళ్ల లోపు ఉన్న స్త్రీ, పురుషులు అర్హులన్నారు. పాలసీదారుడు సహజ మరణం పొందితే రూ.1.30 లక్షలు బీమా వస్తుందని, ప్రమాదవశాస్తూ మృతి చెందితే రూ. 6 లక్షలు బీమా వస్తుందన్నారు. ఒకే ఇంట్లో ఇద్దరు ఆడపిల్లలు ఉంటే ఒక్కొక్కరికి వివాహ నజరానా రూ. 30 వేలు వస్తుందన్నారు. ప్రసవ కానుక గా రూ.30 వేలు ప్రకారం వచ్చే అవకాశం ఉందన్నారు. పాలసీ పొంది ఏడాది తర్వాత లబ్ధిదారులు ప్రమాదం జరిగి 50 శాతం వికలాంగుడైతే రూ.2.50 లక్షలు, వంద శాతం వికలాంగుడైతే రూ.5 లక్షలు పొందే అవకాశం ఉందన్నారు. ఈ పథకం కూలీలకు, కార్మికులకు మాత్రమే కాదని ఉద్యోగులు తప్ప ప్రతి ఒక్కరు అర్హులేనని అన్నారు. రేషన్ కార్డు, ఆధార్ కార్డు జిరాక్స్, 5 ఏళ్ల పాలసీ ప్రీమియం 110 రూపాయల బ్యాంకు చలానా జత చేసి కార్మిక శాఖకు గాని, ఎమ్మార్వో, ఎంపీడీవోల ద్వారా కానీ సమర్పించాలని కోరారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : సిఐటియు

ప్రజాశక్తి - కదిరి టౌన్

కదిరి వ్యవసాయ పరిశోధన కేంద్రంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు నాయకులు కోరారు. ఈ మేరకు వారు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్‌కి సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుంచి అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా 28 మంది మహిళా కార్మికులు పనిచేస్తున్నారని వారికి ప్రతినెలా ఇవ్వాల్సిన వేతనం సక్రమంగా ఇవ్వడం లేదని అన్నారు. దీంతో కుటుంబ పోషణ భారమై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. వీరికి సంబంధించిన పి.ఎఫ్ వివరాలు కూడా ఇవ్వడం లేదన్నారు. గతంలో ఇక్కడ పనిచేసిన అధికారులు ఉద్దేశ పూర్వకంగా బయటి వాళ్లకు పని కల్పిస్తూ కార్మికుల మధ్య గొడవలు పెట్టే ప్రయత్నం చేశారన్నారు. ఈ కేంద్రంలో పని చేస్తున్న కొంతమంది అధికారులు ఇప్పటికీ మహిళా కార్మికులతో అనుచితంగా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. ఒకవైపు బడ్జెట్ లేదనే కారణంతో వీరికి పనులు కల్పించకపోగా ఇప్పుడు మళ్ళీ అదనంగా బయటి కార్మికులను పనిలోకి తీసుకుంటున్నారని చెప్పారు. ఏళ్ళ తరబడి వ్యవసాయ పరిశోధన కేంద్రంలో పని చేస్తున్న మహిళ కార్మికులందరికీ ప్రతిరోజూ పని కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి.ఎల్ నరసింహులు, నాయకులు రామ్మోహన్, బాబ్జాన్, జగన్, ఉదయ్ తో పాటు మహిళా కార్మికులు పాల్గొన్నారు.

వినతిపత్రం సమర్పిస్తున్న నాయకులు, మహిళా కార్మికులు

శాంతి భద్రతల పరిరక్షణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

'పురం' పోలీసులకు డిఐజి శిమోషి ఆదేశం

సమావేశం అనంతరం పోలీస్ అతిథి గృహం నుంచి బయటకు వస్తున్న డిఐజి శిమోషి

ప్రజాశక్తి-హిందూపురం

శాంతి భద్రతల పరిరక్షణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారు ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తి లేదని అనంతపురం రేంజ్ డిఐజి శిమోషి హెచ్చరించారు. ఈ మేరకు ఆయన బుధవారం హిందూపురంలో పర్యటించారు. ఈ సందర్భంగా వన్ టౌన్ స్టేషన్ లో ఉన్న అతిథిగృహంలో డి.ఎస్.పి మహేష్ తో పాటు స్థానిక పోలీస్ అధికారులతో అంతర్గత సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చిలమత్తూరు మండలం నల్లరాళ్లపల్లిలో జరిగిన గ్యాంగ్ రేప్ కేసు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల హిందూపురం రూరల్ మండలం తూమకుంట పారిశ్రామిక వాడలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో జరిగిన భారీ దోపిడీ ఘటనపై డీఎస్పీ మహేష్ తో పూర్తిస్థాయి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సంఘటన జరిగి పది రోజులు గడుస్తున్నప్పటికీ ఎందుకు నిందితులను పట్టుకోవడంలో జాప్యం జరుగుతుందంటూ పోలీసులపై అసహనం వ్యక్తం చేశారు. హిందూపురం డివిజన్ లో ఇటీవల కాలంలో నేరాల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో దానికి సంబంధించి కారణాలను అడిగి తెలుసుకున్నట్లు సమాచారం. ఇదే విషయంలో నేరాలను అదుపు చేయడంలో, విధులలో నిర్లక్ష్యంగా వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందనిహెచ్చరించారు. అయితే పోలీసులతో నిర్వహించిన సమావేశానికి సంబంధించి డిఐజి ఎటువంటి వివరాలను వెల్లడించ లేదు. డిఐజి సమావేశానికి సంబంధించి డీఎస్పీ వివరాలు వెల్లడిస్తూ ముఖ్యంగా తూముకుంట పారిశ్రామిక వాడలో ఉన్న బ్యాంక్ చోరీ, తూముకుంట ప్రాంతంలో ఓ మైనర్ బాలికపై అత్యాచారం, హత్య చేసిన సంఘటనతో పాటు చిలమత్తూరు మండలం నల్ల బొమ్మలపల్లిలో అత్తా కోడలపై జరిగిన సామూహిక అత్యాచార కేసులకు సంబంధించి విషయాలను అడిగి తెలుసుకున్నట్లు వివరించారు. వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఎలాంటి చర్యలు తీసుకోవాలి అన్న విషయాలపై సమావేశంలో చర్చించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిఎస్పి తో పాటు సిఐలు పాల్గొన్నారు.

బహిరంగ మద్యపానం చేస్తే చర్యలు

ప్రజాశక్తి - కదిరి టౌన్

ఓపన్‌డ్రింక్ చేస్తే చర్యలు తీసుకుంటామని సిఐ నారాయణరెడ్డి హెచ్చరించారు.బుధవారం కదిరి పరిసర ప్రాంతాల్లో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న ఆరుగురిని అదుపులోకి తీసుకున్నామని ఆయన చెప్పారు. వారిపై కేసు నమోదు చేసినట్లు వివరించారు.

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్మన్ రమేష్ కుమార్

యువత ఉద్యోగ కల్పన దిశగా అడుగులు వేయాలి

మున్సిపల్ ఛైర్మన్ రమేష్ కుమార్

ప్రజాశక్తి-హిందూపురం

చదువుకున్న యువతి, యువకులు ప్రభుత్వ ఉద్యోగ అవకాశాల కోసం ఎదురు చూడకుండా వారికి ఉన్న మేధా సంపత్తుతో ఎంతో మందికి ఉద్యోగ కల్పన దిశగా అడుగులు వేయాలని, అప్పుడే రాష్ట్రం, దేశం అభివృద్ధి దిశగా పయనిస్తుందని మునిసిపల్ ఛైర్మన్ రమేష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ర్యాంప్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశ్రామికవేత్తలకు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు మేధో సంపత్తి హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిశ్రమల అధికారి నాగరాజు మేధా సంపత్తి, హక్కులు, ఎలా రిజిస్టర్ చేసుకోవాలి, ఎక్కడ రిజిస్టర్ చేసుకోవాలి, వాటి ప్రాముఖ్యత, ఏదైనా సమస్య ఉత్పన్నమైనప్పుడు దానిని ఎలా పరిష్కరించుకోవాలి, పరిశ్రమలకు కావలసిన అవసరాల గురించి, నూతన పారిశ్రామిక పాలసీల గురించి వివరించారు. అదేవిధంగా హైదరాబాదుకు చెందిన ఎన్ ఐ - ఎం ఎస్ ఎం ఈ సంస్థ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఔత్సాహిక పారిశ్రామికవేత్తల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ ఛైర్మన్ రమేష్ కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇలాంటి కార్యక్రమాలను పారిశ్రామికవేత్తలతో పాటు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సదస్సులో రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ బేవినహళ్లి ఆనంద్, పరిశ్రమల శాఖ ఉపసంచాలకులు, ఎన్ ఐ -ఎం ఎస్ ఎం ఈ ప్రతినిధులు, ఇతర అధికారులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీ

ప్రజాశకి - పుట్టపర్తి రూరల్

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలోని సబ్ డివిజన్ పరిధిలో ఉన్న పోలీసులు, విస్తృతంగా వాహనాల తనిఖీలను బుధవారం చేపట్టారు. అసాంఘిక కార్యకలాపాలు పూర్తిగా జిల్లాలో రూపుమాపే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లాలో నేర నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని ఉద్దేశంతోజిల్లా వ్యాప్తంగా విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా జిల్లా పోలీసులు వాహనాలు తనిఖీ చేపట్టి ట్రాఫిక్ నియమాలు,రోడ్డు భద్రత నియమాలు పై అవగాహన కల్పిస్తున్నారు.

పింఛన్ల విషయంలో మానవత్వం మరచిన కూటమి : వైసిపి

ప్రజాశక్తి -పెనుకొండ టౌన్

వికలాంగులపై మంత్రి సవిత కక్షగట్టి పింఛన్లు తొలగించారని మాజీ మంత్రి, వైసిపి జిల్లా అధ్యక్షురాలు ఉషాశ్రీచరణ్ ఆరోపించారు. పింఛన్ల విషయంలో కూటమి ప్రభుత్వం మానవత్వాన్ని పక్కన పెట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని శెట్టిపల్లి పంచాయతీలో దాదాపు 25 మంది పింఛన్లను తొలగించడంతో పింఛను కోల్పోయిన వికలాంగులతో కలిసి ఉషాశ్రీచరణ్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవోను బుధవారం కలిశారు. వీరికి తక్షణమే పింఛన్లు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఈ నెల నుంచి అనేక మంది వికలాంగుల పింఛన్లు తొలగించిందన్నారు. ఎన్నికల ముందు బాబు ష్యూరిటీ అంటూ చెప్పుకొచ్చిన చంద్రబాబు ఇప్పుడు చంద్రబాబు మోసం గ్యారెంటీ అనేలా పరిపాలన చేస్తున్నారని ఎద్దేవా చేశారు. వెరిఫికేషన్ పేరుతో లక్షలాది పింఛన్లు తొలగిస్తున్నారని, ఇలానే జరిగితే రాబోయే రోజుల్లో పెన్షన్లు తొలగించిన బాధితులతో కలిసి కలెక్టర్ ఆఫీస్ ను ముట్టడించే కార్యక్రమం చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ సుధాకర్ రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు నల్లప రెడ్డికృష్ణా రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎంపిడిఒతో మాట్లాడుతున్న నాయకులు

పొంచి ఉన్న ప్రమాదం

ప్రజాశక్తి - రొద్దం

మండలంలోని పెనుకొండ పావగడ ప్రధాన రహదారిలో పాతర్లపల్లి గ్రామం వద్ద పాత వేరుశనగ కాయలు మిల్లు సమీపంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వల్ల ప్రమాదం ఏర్పడింది. ఈ ట్రాన్స్‌ఫార్మర్ ఒక పక్కకి వాలిపోయి ఏ సమయంలోనైనా కూలిపోయే పరిస్థితిలో ఉంది. ప్రమాదకరంగా మారిన ఈ ట్రాన్స్‌ఫార్మర్‌ను సరిచేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించండి

ప్రజాశక్తి - కొత్తచెరువు

సత్యసాయి వాటర్ సప్లైలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆ యూనియన్ నాయకులు రాంప్రసాద్, కేశవయ్య, శివారెడ్డి, కిష్టప్ప డిమాండ్ చేశారు.కొత్తచెరువులోని పుట్టపర్తి రోడ్ లో ఉన్న వాటర్ సప్లై కేంద్రం వద్ద బుధవారం ధర్నా నిర్వహించి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడ ఏర్పాటు చేసిన కార్యరకమంలో నాయకులు మాట్లాడుతూ గత నాలుగు నెలలుగా కార్మికులకు వేతనాలు అందకపోవడంతో కుటుంబాలు పోషించుకోవడం కష్టతరంగా ఉందన్నారు. గత ప్రభుత్వం సంవత్సరానికి 30 కోట్ల రూపాయల నిధులను వాటర్ సప్లై కి ఇచ్చే వారిని ఈ సంవత్సరం ప్రభుత్వం 13 కోట్ల రూపాయల మాత్రమే ఇచ్చిందని విమర్శించారు. సత్యసాయిబాబా జన్మదినాన్ని అధికారికంగా నిర్వహిస్తామంటున్న ప్రభుత్వం తమకు వేతనాలు ఇవ్వడంతో నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. తక్షణమే తమకు వేతనాలు ఇవ్వకుంటే సమ్మె నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం తహశీల్దార్ బాలాంజనేయులుకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో దాదా పీర్, సలీం, జయ, శ్రీనివాసులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

క్షయను నిర్లక్ష్యం చేయొద్దు

ప్రజాశక్తి - కొత్తచెరువు రూరల్

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిదిలో నీ బైరాపురం గ్రామంలో క్షయ వ్యాధిపై డిటిసి సూపర్వైజర్ అబిద్ భాషా ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. క్షయ వ్యాధి పట్ల ఎవరు నిర్లక్ష్యం చేయరాదని, ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. పరిశుభ్రత పాటించి ప్రజలు ఆరోగ్య వంతమైన జీవనం సాగించాలని కోరారు. ఈ కార్యక్రమములో ఎఎన్ఎంలు శైలజ ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - కదిరి టౌన్

పట్టణంలోని శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల విద్యార్థులకు డ్రగ్స్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వెల్ఫేర్ ఆఫ్ డిఫరెంట్లీ ఏబుల్డ్ అసిస్టెంట్ డైరెక్టర్ అర్చన విద్యార్థులకు పలు సూచనలు సలహాలు అందించారు. పలువురు విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ మంచి భవిష్యత్‌కు పునాది వేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సూర్య ప్రకాష్ రెడ్డి, బిఇడికళాశాల ప్రిన్సిపల్ బాబా ఫక్రుద్దీన్, సీనియర్ అధ్యాపకులు బాబు, రవి, నాగరాజు, హిమబిందు, రోషిని, సమీరా పాల్గొన్నారు.

ప్రతిభా విద్యార్థులకు అభినందన

లేపాక్షి : స్థానిక జవహర్ నవోదయ పాఠశాల, కళాశాలల విద్యార్థులు రీజినల్ స్థాయి నుండి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన నేపథ్యంలో ప్రిన్సిపల్ నాగరాజు ఆధ్వర్యంలో పాఠశాల సిబ్బంది తోటి విద్యార్థులు ప్రతిభా విద్యార్థులను బుధవారం అభినందించారు. అండర్ 14, అండర్ 17విభాగలలో క్రికెట్,ఖోఖో, జూడో, బాస్కెట్ బాల్ యోగ ఆటలు పోటీలు జాతీయ స్థాయి నవోదయ సంస్థ ల ఆధ్వర్యంలో కటక్, భోపాల్,రాజకోట్, గుంటూరు తదితరప్రాంతాల్లో జరిగే పోటీలకు తమ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆఫ్సార్ అలీ, సిబ్బంది విద్యార్థుల పాల్గొన్నారు.

మెరుగైన సేవలందించండి

బత్తలపల్లి : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను తెలుసుకొని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ధర్మవరం డివిజనల్ అభివృద్ధి అధికారి జనార్దన్ రావు సచివాలయ సిబ్బందికి సూచించారు. బుధవారం మండల కేంద్రమైన బత్తలపల్లిలోని సచివాలయం 2 ను మండల అభివృద్ధి అధికారి నరసింహనాయుడుతో కలిసి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సచివాలయ సిబ్బంది ప్రభుత్వ పథకాలు,పీఫోర్ సర్వే,వర్క్ ఫ్రంహోం సర్వే,తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ,సిటిజన్ ఈకేవైసీ,తదితర ప్రభుత్వ పథకాల అమలు గురించి తెలుసుకొని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు.

మహారాజ శ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో, కదిరి
I.A.No.1058/2022 in I.A.No.1055/2022 in I.A.No.1054/2022 in O.S.No.319/2021
Between:
గసక సాంబశివ మరియు ఇతరులు
...పిటీషనర్స్-వాదులు
మరియు
1.పి.ఓబులప్ప మరియు ఇతరులు
...రెస్పాండెంట్లు-ప్రతివాదులు
2.కె.సుకన్య W/o జయచంద్ర రెస్పాండెంటు 5వ ప్రతివాది R/o మంగదిన్నిపల్లి H/o కొర్తికోట, తనకల్లు (మం)
5వ ప్రతివాదికి నోటీసు
ఇందుమూలముగా 5వ ప్రతివాది అయిన కె.సుకన్య నీకు తెలియజేయడం ఏమనగా, వాదులు అయిన గసక సాంబశిమ మరియు ఇతరులు నీపై పై దావా ఆస్తి కొరకు ఇంజక్షన్ మరియు హక్కును డిక్లర్ చేయమని పై దావా నీపైన పై కోర్టునందు వేసివున్నారు. పై దావా మీ హాజరు నిమిత్తం 21-08-2025వ తేదిన వాయిదా వేసినారు. కావున ప్రతివాది అయిన మీరు పై కోర్టునందు ఉదయం 10:30 గం॥లకు హాజరు కావలెను. అట్లు హాజరు కాని యెడల మీ పరోక్షమున కోర్టువారు నిర్ణయము తీసుకోగలరు.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
తేది : 21-08-2025
యస్.శివశంకర్ రెడ్డి
వాదితరుపు వకీలు, కదిరి.

ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయం : టిడిపి

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

ధర్మవరం నియోజకవర్గంలో నెల రోజుల నుండి తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ ఆదేశాలతో జరుగుతున్న మీ సమస్య – మా బాధ్యత కార్యక్రమాన్ని బుధవారం పట్టణంలోని 24వార్డు పార్థసారథి నగర్, నెహ్రు నగర్, 25 సాయినగర్ వార్డుల్లో నిర్వహించారు. ఆయా వార్డుల ఇన్‌ఛార్జులు మాధవరెడ్డి, అద్ర మహేష్, కోరే గోపాల్, జైలర్ వెంకటేష్ ఆధ్వర్యంలో ప్రజలనుండి అర్జీలను స్వీకరించారు, ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు పరిసే సుధాకర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతీ వార్డు లో ప్రజలను కలసి వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇంటి స్థలం, పించన్లపై ఎక్కువగా అర్జీలు వచ్చాయన్నారు. వీటిని స్థానిక సచివాలయ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, రెవిన్యూ అధికారుల ద్వారా పరిశీలించి న్యాయం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమలో తెలుగుదేశం పార్టీ నాయకులు నాగూర్ హుస్సేన్, పరంధామరెడ్డి, నారాయణస్వామి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు,

అర్జీలు స్వీకరిస్తున్న నాయకులు

స్టాక్‌పాయింట్ తనిఖీ

ప్రజాశక్తి -ధర్మవరం రూరల్

మండల కేంద్రంలో ఉన్న మండల లెవెల్ స్టాక్ పాయింట్‌ను ఆర్డీవో మహేష్ బుధవారం తనిఖీ చేశారు. గోదాంలో నిల్వలో ఉన్న నిత్యావసర వస్తువులు (బియ్యం, చెక్కెర, మొదలైనవి) పరిశీలించారు.స్టాక్ రిజిస్టర్, ఇతర రికార్డులను పరిశీలించారు. సరుకుల లభ్యత , పంపిణీ వివరాలను క్రాస్ చెక్ చేశారు. గోదాం నిర్వహణ, సరుకుల నిల్వ పరిస్థితులు, పరిశుభ్రత, తూకం యంత్రాల వాడకాన్ని పరిశీలించారు.అక్కడ విధులు నిర్వహిస్తున్న పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం సిబ్బందిని ప్రశ్నించి, విధులు పూర్తిగా నిబద్ధతతో నిర్వర్తించాలని ఆదేశించారు. ప్రజలకు నిత్యావసర సరుకులు సమయానికి, పారదర్శకంగా అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకూడదని హెచ్చరించారు. సంబంధిత అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న ఆర్డీవో

ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

ప్రతి సంవత్సరము సెప్టెంబర్ 5వ తేదీన ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని ఆత్మీయ ట్రస్ట్ ధర్మవరం వారి ఆధ్వర్యంలో నిర్వహించే ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల కోసం అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఆత్మీయ ట్రస్ట్ చైర్మన్, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి కోరారు. ఈ మేరకు ఆయన బుధవారం యుటిఎఫ్ ధర్మవరం జోన్ నాయకులతో కలసి ధర్మవరం పట్టణంలోని ఎన్జీవో కార్యాలయం నందు ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. అనంతపురం, శ్రీ సత్య సాయి ఉమ్మడి జిల్లాలలోని ప్రభుత్వం రంగంలోని అన్ని యాజమాన్య పాఠశాలల్లో పనిచేస్తున్న అన్ని కేడర్ల ఉపాధ్యాయులు 15 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకున్న ఈ పురస్కారానికి దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని చెప్పారు. అర్హులు ఈనెల 20వ తేదీ లోపల తమ దరఖాస్తులను అందజేయాలని తెలిపారు.మరిన్ని వివరాలకు 9030944717, 9441734907 ఫోన్ నెంబర్లకు సంప్రదించవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం జోన్ యుటిఎఫ్ నాయకులు రామకృష్ణ నాయక్, లక్ష్మయ్య, ఆంజనేయులు, హరికృష్ణ, రాంప్రసాద్, మేరీ వరకుమారి, నాగేంద్రమ్మ, సాయి గణేష్, నాగిరెడ్డి, రామాంజనేయులు, అమర్ నారాయణరెడ్డి, వెంకట కిషోర్, బి. ఆంజనేయులు, ఆదిశేషు తదితరులు పాల్గొన్నారు.

విద్యతో పాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు

ప్రజాశక్తి-హిందూపురం

ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణిస్తే వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన క్రీడా పోటీలను మహాత్మాగాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మున్సిపల్ చైర్మన్ ప్రారంభించారు. ఇందులో భాగంగా కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ విభాగాల్లో 22 సంవత్సరాల లోపు పురుషులు, మహిళల క్రీడా జట్లను ఎంపిక చేశారు. ఎంపికైన జిల్లా జట్లు తిరుపతి నందు ఈనెల 11వ తేదీ నుండి 15వ తేదీ వరకు నిర్వహించే జోనల్ స్థాయి పోటీలలో పాల్గొంటాయనిక్రీడాధికారులు తెలిపారు. అక్కడ గెలుపొందిన జట్లు విజయవాడలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారిఉదయ భాస్కర్, ఎంజీఎం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాండురంగనాయకులు, జిల్లా ఎస్ జి ఎఫ్ కార్యదర్శి మొరార్జీ యాదవ్, జిల్లా పిడి, పిఈటిల అధ్యక్షులు శివ కుమార్, రాష్ట్ర పిడి, పీఈటిల అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి సురేష్ కుమార్‌తో పాటు వివిధ పాఠశాలల పీడీలు, పిఇటిలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్

రైతు సంక్షేమమే లక్ష్యం

ప్రజాశక్తి - బుక్కపట్నం

రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కూటమి నాయకులు తెలిపారు. జిల్లాలోని అతి పెద్ద చెరువు అయిన బుక్కపట్నం చెరువు నుంచి పంట పొలాలకు వెళ్లే ప్రధాన సాగునీటి కాలువల మరమ్మతు పనులను బుధవారం ప్రారంభించారు. బుక్క పట్నం చెరువు కింద రైతులపంట పొలాలకు వెళ్లే ప్రధాన కాలువలు కుంచించుకుపోయి, ముళ్లపొదలు, పిచ్చి మొక్కలు, డ్రైనేజీ నీటితో నిండిపోయి కాలువలు అధ్వానంగా మారాయి. దీంతో నీటి ప్రవాహానికి ఇబ్బందికరంగా మారింది. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో రైతుల సౌకర్యం కోసం జెసిపి యంత్రాల సహాయంతో పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి పత్తి చంద్రశేఖర్, టిడిపి మండల కన్వీనర్ మలిరెడ్డి, మార్కెట్‌యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్, సాగునీటి సంఘం ఉపాధ్యక్షులు సంజీవ రాయుడు, ప్రాథమిక సహకారసంఘం అధ్యక్షులు చెన్నకృష్ణ, ఎర్ర కేసి, వెంకట రాముడు, దాసరి శ్రీనివాసులు, సయ్యద్ భాష, ఆదినారాయణ, సతీష్ కుమార్ రైతులు పాల్గొన్నారు.

పనులు ప్రారంభిస్తున్న నాయకులు

ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం : టిడిపి

ప్రజాశక్తి - బత్తలపల్లి

ప్రజల వ్యక్తిగత ప్రజా సమస్యల పరిష్కారం టిడిపితోనే సాధ్యమని మండల టిడిపి నేతలు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని తంబాపురంలో మీ సమస్య మా బాధ్యత కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీ సమస్య మా బాధ్యత కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. ప్రజల సమస్యలకు సంబంధించి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ముళ్లగూరు అయ్యప్ప, యర్రాయపల్లి సుబ్బరాయుడు,గోనుగుంట్ల అమర్నాథ్ చౌదరి, కిట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం :తెలుగుదేశం పార్టీతోనే అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందని టిడిపి మండల అధ్యక్షులు హెచ్ఎన్ రాము, నాయకులు పేర్కొన్నారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని రూరల్ మండలం కొటిపి పంచాయతీలో బుధవారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటింటికి వెళ్ళి ఈ ఏడాది పరిపాలనలో కూటమి ప్రభుత్వం అందించిన పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వర్థ నారాయణ రెడ్డి, అరుణాచల రెడ్డి, మాజీ జడ్పీటీసీ ఆదినారాయణ, ఐటీడీపి రామాంజి, శ్రీరాములు, ప్రదీప్, సర్పంచులు పాల్గొన్నారు.

విద్యుత్ సబ్‌స్టేషన్ ముట్టడి

ప్రజాశక్తి - కొత్తచెరువు

విద్యుత్ సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ స్థానిక విద్యుత్‌సబ్‌స్టేషన్నుు సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం ముట్టడించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ముత్యాలు మట్లాడుతూ మండల వ్యాప్తంగా అనధికార విద్యుత్‌కోతలు అధికంగా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రాన్స్‌కో అధికారుల వైఖరితో గృహ విద్యుత్ వినియోగదారులు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. బిల్లుల వసూళ్లలో ఉన్న శ్రద్ధ విద్యుత్ సరఫరాలో చూపించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్తచెరువులో పగటిపూట ఇష్టానుసారంగా విద్యుత్‌కోతలు విధిస్తున్నారన్నారు. తక్షణమే సమస్యలు పరిష్కరించాలని ఏఈ వెంకటేష్ నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కో కన్వీనర్ శంకర్ రెడ్డి, భాష, స్థానికులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డ్ డైరెక్టర్లుగా హేమావతి, చంద్ర మాణిక్యం

ప్రజాశక్తి - బుక్కపట్నం

పుట్టపర్తి మార్కెట్ యార్డ్ డైరెక్టర్లుగా మండలానికి చెందిన ఇద్దరు టిడిపి నాయకులకు అవకాశం కల్పించారు. బుధవారం ప్రకటించిన జాబితాలో మండలానికి చెందిన హేమావతి, చంద్ర మాణిక్యంను మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్లుగా తెలుగుదేశం ప్రభుత్వం ఎంపిక చేసింది. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ డైరెక్టర్లుగా ఎంపికైన వారు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. రైతులకు అందుబాటులో ఉంటూ, మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు.

సమన్వయంతో అభివృద్ధి చేద్దాం : ఎమ్మెల్యే

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట

ప్రజాశక్తి - కదిరి టౌన్

కదిరి మున్సిపాల్టీని అభివృద్ధి పథంలో నడిపేందుకు సమన్వయం తో ముందుకెళ్దామని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కౌన్సిలర్లకు, అధికారులకు సూచించారు. పట్టణ అభివృద్ధి పై బుధవారం పట్టణంలోని మున్సిపల్ హాల్ నందు మున్సిపల్ చైర్ పర్సన్ అధ్యక్షతన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వార్డులలో మౌలిక సదుపాయాలు కల్పించాలని మున్సిపాల్టీని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రంలో చైర్ పర్సన్ దిల్షాద్ ఉన్నిషా, వైస్ ఛైర్మన్ సుధారాణి, కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్,తదితరులు పాల్గొన్నారు

భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు : యువత తన బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అన్నారు. టీఎన్ఎస్ఎఫ్ నాయకుడు సల్మాన్ ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్స్ పోస్టర్లను ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కదిరి మున్సిపల్ చైర్మన్ దిల్షాద్ ఉన్నిసా , ఆంధ్రప్రదేశ్ బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతా నాగరాజు, కదిరి టౌన్ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్ , బహుద్దీన్ , సూర్య శేఖర, రాజేంద్ర , టీఎన్ఎస్ఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఈద్గా అభివద్ధికి ప్రభుత్వం చొరవ : ముస్లిం ల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం కదిరి పట్టణంలో ముస్లిం మతపెద్దలతో సమావేశం నిర్వహించారు.ఈద్గా పరిరక్షణ అభివృద్ధి పనులకు సంబంధించి కమిటి పెద్దలతో చర్చించారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ షమీర్ పీర్ ఖాద్రి, మౌలానా సమీవుల్లా ఖాస్మీ , బహువుద్దీన్ మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

అన్నదాత సుఖీభవ, తల్లికి వందనంపై స్పెషల్ గ్రీవెన్స్

ప్రజాశక్తి-పెనుకొండ

అన్నదాతసుఖీభవ, తల్లికి వందనం పై గురువారం స్పెషల్ గ్రీవెన్స్ ను నిర్వహిస్తున్నట్లు టిడిపి మండల కన్వీనర్ ఈశ్వర్ ప్రసాద్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అన్నదాతసుఖీభవ, తల్లికి వందనం పథకం లో అర్హులై ఉండి నగదు జమ కాని వారి కోసం ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. స్పెషల్ గ్రీవెన్స్‌లో తహశీల్దార్, ఎంపీడీవో ఎంఈవో, వ్యవసాయ అధికారులు పాల్గొంటారన్నారు. తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో ఉదయం 10 గంటల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తారని ఆయన తెలిపారు. రైతులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అన్నదాత సుఖీభవకు సంబంధించి ఆధార్, 1-బి, పట్టదారు పాసుపుస్తకం, సంబంధిత పత్రాలు, తల్లికి వందనానికి సంబంధించి తల్లి, తండ్రి, విద్యార్థి ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలు, రేషన్ కార్డు జిరాక్స్ కాపీ, తల్లి బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్ కాపీ, విద్యార్థి స్టడీ సర్టిఫికేట్ జిరాక్స్ కాపీ సంబంధిత పత్రాలు తీసుకురావాలని చెప్పారు.

పరిగి : పిఎం కిసాన్,అన్నదాత సుఖీభవ నిధులు అర్హులైన రైతుల ఖాతాలోకి జమ కాకపోతే సంబంధిత అధికారుల దృష్టికి సమస్యను తీసుకురావాలని మండల ఏవో శ్రీకృష్ణ రైతులకు సూచించారు. బుధవారం పరిగి మండలంలోని బీచిగానిపల్లి, ఉటకూరు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ఆయన రైతులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. మొక్కజొన్న,కంది పంట సాగులో తీసుకోవాల్సిన సమగ్ర పంటల యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో బీచిగానిపల్లి సర్పంచి బాలాజీ, వ్యవసాయ విస్తరణ అధికారి మోహన్ రెడ్డి , రైతు సేవా కేంద్రం సిబ్బంది సునీత, సింధు, రైతులు, నాయకులు పలువురు పాల్గొన్నారు.

సోమందేపల్లి : స్థానిక మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో గురువారం ప్రత్యేక గ్రీవెన్స్‌ను నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ వెంకటలక్ష్మి, టిడిపి మండల కన్వీనర్ వెంకటేష్ వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలు అర్హులైనవారికి వర్తించకపోతే వారు తమ అర్జీలను ప్రత్యేక గ్రీవెన్స్ లో అందజేయాలని కోరారు.

రొద్దం : స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో గురువారం ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహిస్తున్నట్లు టిడిపి మండల కన్వీనర్ నరహరి తెలిపారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలకు అర్హులై ఉండి ఈ పథకాలు వర్తించని వారు వినతులు సమర్పించుకోవాలని కోరారు.

బంగారు గొలుసు అపహరణ

ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైమ్

ఇద్దరు అంగతులకు ఓ వృద్ధురాలికి మాయమాటలు చెప్పి ఆమె వద్ద ఉన్న బంగారు చైను అపహరించుకుపోయిన ఘటన పట్టణంలో చోటుచేసుకుంది. అందుకు సంబందించిన వివరాలు.. స్థానిక ఎస్‌బిఐ రహదారిలో కుసుమాంబ అనే వృద్ధురాలు చిన్న హోటల్ తో పాటు ఫ్యాన్సీ దుకాణం నడుపుకుంటోంది. ఈ నేపథ్యంలో బుధవారం ఆమె దుకాణం వద్దకు ఇద్దరు యువకులు వచ్చారు. జువెలరీ వస్తువులు కావాలని అడిగారు. ఆమె వాటిని చూపిస్తున్న సమయంలో అగంతకులు వృద్ధురాలిని మాటల్లో దించారు. మెడలోని బంగారు చైను ఇస్తే అంతకు రెట్టింపు బంగారు ఇస్తామని యువకులు నమ్మబలికారు. దీంతో ఆమె తన మెడలోని 4 తులాల బంగారు చైను ను వారికి ఇవ్వగా చైను తీసుకున్న ఆ యువకులు అక్కడి నుంచి బైకులో వెళ్లిపోయారు. తాను మోసపోయానని గ్రహించిన వృద్ధురాలు కేకలు పెట్టినా ప్రయోజనం లేకపోయింది. దీంతో వృద్ధురాలు, ఆమె కూతురు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు సీసీ కెమెరాల ద్వారా పరిశీలన చేపట్టారు. త్వరలోనే దుండగులను పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

ప్రజాశక్తి- మడకశిర

నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలో మంగళవారం జరిగిన సంఘటనలో మృతిచెందిన వారి కుటుంబాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి పరామర్శించారు. గుడిబండ మండలం హీరేతురిపి గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త తిమ్మన్న విద్యుత్ షాక్ తో మృతిచెందాడు. మడకశిర మండలం హరే సముద్రం పంచాయతీ ఉప్పార్లపల్లి గ్రామానికి చెందిన రత్నమ్మ పిడుగుపాటుతో మృతిచెందింది. దీంతో మృతుల కుటుంబాలను డాక్టర్ శ్రీనివాసమూర్తి బుధవారం పరామర్శించారు.

తల్లిపాల వారోత్సవాలు

ప్రజాశక్తి-సోమందేపల్లి

సోమందేపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోగల సోమందేపల్లి గోరంట్ల, పరిగి మండలాలు చెందిన హెల్పర్లు సిడిపిఓ శాంత లక్ష్మీ ఆధ్వర్యంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. కార్మికులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిపాల విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సుభారాణి, మూడు మండలాలకు చెందిన అంగన్వాడీలు పాల్గొన్నారు.

చిలమత్తూరు : తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని సిడిపివో వరలక్ష్మి అన్నారు. మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి టిడిపి మండల కన్వీనర్ శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ తల్లిపాల విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గౌరి శంకర్, బయపరెడ్డి, అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నల్లమాడ :మండల కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ సత్యవతి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాల విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో డివైహెచ్ రామచంద్ర, వెలుగు గోపాల్ నాయుడు, మహిళ సేవ కార్యకర్త జి ఎం ఎస్ కె ప్రజ్ఞ, అంగన్వాడీలు, సిఐటియు రంగమ్మ, కమలమ్మ, పద్మావతి, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : తల్లిపాలతోనే బిడ్డకు ఆరోగ్యమని ఐడిసిడిఎస్ సూపర్ వైజర్ లక్ష్మీదేవి అన్నారు ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా బుధవారం కదిరి మున్సిపల్ పరిధిలోని వీవర్స్ కాలనీ అంగన్ వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

పుట్టపర్తి రూరల్: తల్లిపాలే బిడ్డకు ఎంతో శ్రేయస్కరమని పుట్టపర్తి సిడిపిఒ జయంతి పేర్కొన్నారు. మండల పరిధిలోని పలు అంగన్వాడి కేంద్రాలలో బుధవారం తల్లిపాల వారోత్సవాల గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఐసీడీఎస్ సూపర్వైజర్ సుజాత, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ లక్ష్మి, సిహెచ్‌ఒ పార్వతమ్మ,, ఎఎన్ఎం సుభాషిణి అంగన్వాడీ కార్యకర్తలు వనజ, మాలతీ, జరీనా, కల్పన తదితరులు పాల్గొన్నారు.

బూదిలి సింగల్ విండో అధ్యక్షులుగా శంకర్ రెడ్డి ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి గోరంట్ల

మండలంలోని బూదిలి సింగిల్ విండో అధ్యక్షులుగా రామన్నపల్లి శంకర్ రెడ్డి బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు ఈ సందర్భంగా శంకర్ రెడ్డి మాట్లాడుతూ సహకార సంఘంలోని రైతులకు అందుబాటులో ఉంటూ సొసైటీ పరంగా వారికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు అలాగే సొసైటీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. తనను సొసైటీ అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు కూటమి నాయకులకు ధన్యవాదాలు తెలిపారు అనంతరం సింగల్ విండో డైరెక్టర్లుగా నవీన్ కుమార్, కుల్లాయప్ప బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, మాజీ కన్వీనర్ సోమశేఖర్, నాయకులు రాజారెడ్డి, పచ్చ అశోక్, సుబ్బారెడ్డి, వేణు, జయరాం, నాగే నాయక్, బాలాజీ, ప్రభు, శంకర్, ఈడిగ రవి, బ్రహ్మయ్య, చంద్ర గోపాల్ రెడ్డి, రమణ, జనసేన నాయకులు సురేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలో ప్రజలకు అన్యాయం : వైసిపి

ప్రజాశక్తి - మడకశిర

కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని వైసిపి నాయకులు విమర్శించారు. ఈ మేరకు వారు బుధవారం పట్టణములో బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ వజ్రా భాస్కర్ రెడ్డి , సమన్వయకర్త ఈరలకప్ప , నగర పంచాయతీ ఇంచార్జి భారతి రెడ్డి , పట్టణ అధ్యక్షులు సతీష్ కుమార్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ వైసిపి నగర పంచాయతీ కమిటీలు సంస్థాగతంగా పార్టీ నిర్మాణం కోసం పనిచేయాలన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలు అక్రమాలను ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చకుండా ఏ విధంగా ప్రజలను మోసం చేస్తుందో ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సతీష్ కుమార్, రామచంద్ర రెడ్డి, గోపి, ఫక్రుద్దీన్ సైపుల్లా తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి - బుక్కపట్నం

మండల కేంద్రంలోని శ్రీ సత్యసాయి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ అప్లికేషన్, మ్యాథమెటిక్స్ (నాన్ శాంక్షన్ పోస్ట్) సబ్జెక్టులు బోధించుటకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ హుస్సేన్ తెలిపారు. మ్యాథమెటిక్స్, కంప్యూటర్ అప్లికేషన్ నందు గ్రాడ్యుయేషన్ లో 55 శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండి, సెట్ నెట్ పి.హెచ్.డి. ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు ఆగస్టు 11వ తేదీ సాయంత్రం 5 గంటల లోపల దరఖాస్తులను కళాశాల నందు అందచేయాలని కోరారు. ఆగస్టు 12వ తేదీన ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని ఒరిజినల్ సర్టిఫికేట్స్ తో అభ్యర్థులు హాజరు కావాలని తెలిపారు. మరిన్ని వివరాల కోసం 9160044786, 9618853847 ఫోన్ నెంబర్లను సంప్రదించాలన్నారు.

'వైసీపీతోనే గ్రామ స్వరాజ్యం'

ప్రజాశక్తి - నల్లచెరువు

వైసిపితోనే గ్రామ స్వరాజ్యం సాధ్యమని ఆపార్టీ నియోజకవర్గ సమన్వయకర్త బిఎస్. మక్బూల్ అన్నారు. మండల పరిధిలోని ఉప్పార్లపల్లి గ్రామంలో బుధవారం నల్లచెరువు మండల వైసీపీకన్వీనర్ మండెం రవికుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన చంద్రబాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ కార్యక్రమంలో మక్బూల్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాది అయినా ఒక్క హామీని కూడా సక్రమంగా అమలు చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు నజీర్, కదిరి మండల టౌన్ కన్వీనర్ బాబ్ జాన్, తనకల్లు మండల కన్వీనర్ అశోక్ వర్ధన్ రెడ్డి, ఆలయకమిటి మాజీ చైర్మన్ ఆనంద రెడ్డి,ఎంపిటిసి రమణారెడ్డి,మాజీ సర్పంచులు నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు పోరెడ్డి వెంకట రెడ్డి,మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.